

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

05 ఫిబ్రవరి 2026 పేజీలు : 08



**చుట్టూ ఎత్తైన కొండకోనలు, జలజల పారే జలపాతాలు, దట్టమైన అడవి, ప్రశాంతమైన వాతావరణం ప్రకృతి దృశ్యాలతో కొలువైన క్షేత్రం పెంచలకోన. ఈ ప్రాంత పరిసరాలన్నీ అందమైన సర్పాకృతి కలిగిన దట్టమైన చెట్లతో కూడిన కొండలు ఉన్నాయి. ఈ పెంచలకోన ఆలయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు నగరం నుంచి సుమారుగా 75 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సముద్ర మట్టానికి 3 వేల అడుగుల ఎత్తున నల్లమల అడవులు, శేషాచలం అడవులు కలిసిపోయె ప్రాంతంలో ఈ పెంచలకోన క్షేత్రం వెలసింది. ఈ క్షేత్రంలో నిత్యం భక్తులతో శోభాయమానంగా వెలుగొందుతోంది.**




ప్రకృతి అందాల నడుమ..

# పెనుశిల లక్ష్మీనృసింహ ఆలయం







**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

చెంచురాజు కుమార్తె చెంచు లక్ష్మీ సంచరించిన నాటి చెంచులకోనే నేటి పెంచలకోనగా మారింది. దక్షిణాదిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పెంచలకోన పేరు గాంచింది. ఈ ప్రాంతం చుట్టూ సుందరమైన సర్పాకృతి కలిగిన దట్టమైన చెట్లతో కూడిన కొండలు ఉన్నాయి. వాటి నడుమనే దివ్యమైన దేవస్థానం వెలసింది. ఆలయ చరిత్ర శ్రీ మహా విష్ణువు కృతయుగాన ప్రహ్లాదుని రక్షించేందుకు హిరణ్యకసిపుని సంహరించిన అనంతరం వెలిగొండల కీకారణ్యంలో గర్జిస్తూ ఆవేశంగా సంచరిస్తున్న సమయంలో చెంచురాజు కుమార్తె చెంచులక్ష్మీ తన చెలికత్తెలతో అడవిలో విహరిస్తుండగా స్వామివారి భీకర రూపాన్ని చూసిన చెలికత్తెలు భయంతో పారిపోగా చెంచులక్ష్మీ మాత్రం స్వామివారిని చూసి భయపడకుండా నిలబడిపోయినట్లు చరిత్ర చెపుతుంది. దీంతో ఆమె ధైర్యసాహసాలు, అంద చందాలకు ముగ్ధుడైన స్వామివారు చెంచురాజుకు కప్పం చెల్లించి ఆమెను వివాహం చేసుకొని ఆ సుందర వనితను పెనవేసుకోని శిలారూపంలో ఇక్కడ స్వయంభువుగా వెలసినట్లు పురాణ కథనం. దీంతోనే స్వామివారిని పెనుశిల లక్ష్మీ నసింహస్వామిగా పిలుస్తారు. అయితే చెంచు లక్ష్మీని స్వామి వివాహమాడారని తెలుసుకున్న ఆయన సతి ఆదిలక్ష్మీ అమ్మవారు ఆగ్రహించి స్వామికి అల్లంత దూరంలో ఏటి అవతల గట్టుకు వెళ్ళిపోయినట్లు కథనం. దీంతో అమ్మవారికి ఇక్కడ దేవస్థానం నిర్మించారు. ఆలయ విశేషాలు తూర్పు కనుమల మధ్య పర్వత ప్రాంతాలల్లో

-మిగతా 2లో



పార్కు స్థలాన్ని ఆక్రమిస్తే..

## కఠిన చర్యలు

లోపల పేజీలో

వాక్-ఎ-థాన్

## అవగాహన ర్యాలీ

మంత్రి లోకేష్‌తోపాటు అల్పాహార విందులో

## ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ వచ్చిన మంత్రి నారా లోకేష్‌తో కలిసి బుధవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ సహచర ఎంపీలతో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఇతర అంశాలపై చర్చించారు. రాష్ట్ర అభివృద్ధిలో తీసుకోవాల్సిన చొరవ, పలు విషయాలపై మాట్లాడారు.



సమగ్ర కుటుంబ సర్వేను

# వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంపిడివోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేను ప్రతిరోజూ నిర్వహించాలని, ఈ అంశంపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వాలిడేషన్ సమయంలో

-మిగతా 2లో

# సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల - అక్షరాంధ్ర కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత వైపు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం నెల్లూరు నగరంలోని టీటీడీ కల్యాణ మండపం ఎదురువీధిలో ఉన్న దర్గామిట్ట రామనగర్, 37వ వార్డు పరిధిలోని వార్డు సచివాలయంలో నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యాసకులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారు ఏవిధంగా చదువుతున్నారో తెలుసుకున్నారు. అభ్యాసకుల చదువు సామర్థ్యాన్ని పరీక్షించడంతో పాటు, బోధన నిర్వహిస్తున్న వాలంటీర్ టీచర్ల బోధన విధానాన్ని కూడా సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సరళమైన పదాలు, సరళమైన వాక్యాలు, సులభమైన గణిత పద్ధతుల ద్వారా అభ్యాసకులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అభ్యాసకులు ప్రతి రోజూ అక్షరాంధ్ర కేంద్రాలకు హాజరై క్రమం తప్పకుండా విద్యను అభ్యసించాలని తెలిపారు. మార్చి 29వ తేదీన నిర్వహించనున్న అక్షరాస్యత పరీక్షలకు అర్హులైన అభ్యాసకులు అందరూ తప్పనిసరిగా పాల్గొని, అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అక్షరాస్యులుగా మారాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వయోజన విద్య డిడి మస్తాన్ రెడ్డి, నగర అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి హిమబిందు, వయోజన విద్య-అక్షరాంధ్ర నోడల్ అధికారి మల్లు మస్తాన్ రెడ్డి, సూపర్వైజర్లు ఎం.కృష్ణ కిశోర్, ఎల్.రామ్ కుమార్, మెప్మా సీఎంఎం జరీనా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ విలేజ్‌గా నరుకూరు గ్రామం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని గూడూరు బ్లాక్‌లోని నరుకూరు గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా అభివృద్ధి చేయడానికి గుర్తించారనేది నిజమేనా.. అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఈ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. డిజిటల్ గ్రామంలో అందించబోయే సేవలు, ప్రాజెక్టు ఎంత సమయానికి పూర్తవుతుంది, జిల్లాలోని ఇతర గ్రామాలను డిజిటల్ గ్రామంగా మార్చడానికి ఏవైనా ప్రణాళికలు ఉన్నాయా.. అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 700 గ్రామాలలో (ప్రతి జిల్లా నుండి ఒక గ్రామం) పౌరులకు ప్రభుత్వ సేవలతో పాటు విద్య సేవలు, ఆరోగ్య సేవలు, నైపుణ్య అభివృద్ధి సేవలు, సోలార్ లైట్స్, ఆర్థిక సేవలను అందించడానికి డిజిటల్ విలేజ్ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించబడిందన్నారు. రాష్ట్రంలో, నెల్లూరు జిల్లాలోని గూడూరు బ్లాక్‌లోని నరుకూరు గ్రామంతో సహా 13 గ్రామాలు ఈ పథకం కిందకు చేరాయన్నారు. ఈ ప్రాజెక్ట్ మార్చి 31, 2024 నాటికి విజయవంతంగా పూర్తి చేయబడిందని చెప్పారు. ఈ ప్రాజెక్టు కింద బేసిక్ కంప్యూటర్ కోర్సు (బీసీసీ), కంప్యూటర్ కాన్సెప్ట్‌పై కోర్సు (సీసీసీ), టాలీ- కౌశల్ ప్రమాణ్ పాత్ర, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బేసిక్ కోర్సు (బీసీఐటీ), పోటీ పరీక్ష శిక్షణ, జూాణ (కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్) యొక్క ప్రాథమిక అంశాలు, టెలి-హెల్త్, టెలి-వెటర్నరీ సంప్రదింపులు, ఆర్థిక చేరిక అవగాహన కార్యక్రమం, సోలార్ వీధిలైట్లు, వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి వంటి సేవలు అందుతాయన్నారు.

### కమిటీ ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి :

నెల్లూరు ఎంపీ, కమిటీ ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ మెంబర్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుధవారం కమిటీ ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఢిల్లీలో దక్షిణాఫ్రికా పార్లమెంట్ కేటాయింపుల స్టాండింగ్ కమిటీ సభ్యులతో జరగగా వివిధ అంశాలపై వారు చర్చించారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, ప్రభుత్వ రంగ కంపెనీల అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా దక్షిణ ఆఫ్రికా సభ్యులతో వివిధ అంశాలపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.

## పొదలకూరులో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని 21 రైతు సేవ కేంద్రాల పరిధిలో రబీ పంట సీజనుకు సంబంధించి వెబ్ ల్యాండ్, నాన్ వెబ్ ల్యాండ్ కలిపి సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతున్నట్లు మండల వ్యవసాయ శాఖాధికారి ప్రతాప్ బుధవారం వెల్లడించారు. ఎకరాకు సగటున 29.27 క్వింటాళ్ల దిగుబడి చొప్పున లెక్కిస్తే, మండలం మొత్తం మీద సుమారు 5.95 లక్షల క్వింటాళ్ల వరి దిగుబడి వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ దిగుబడిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మండలంలో 13 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యంలోని తేమశాతం సక్రమంగా పరీక్షించేందుకు జేపీఎస్ ఇండస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో తేమశాతం మీటర్లను క్యాలిబ్రేషన్ చేసి పనితీరును పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకారం,మొదటి రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,389, 2వ రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,369 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పొదలకూర్ మండలంలో ప్రధానంగా కేఎన్ఎమ్, ఆర్ఎన్ఆర్ వరి రకాలు సాగులో ఉన్నాయని తెలిపారు. రైతులు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టి, వడ్లు ఇరుగుళ్లు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 17 శాతం తేమశాతం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




అలాగే, పంట నమోదు చేసుకున్న రైతుల నుంచే కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం స్వీకరించనున్నందున, వరి సాగు చేస్తున్న ప్రతి రైతు, కౌలు రైతులు కూడా తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకుని వద్ద పంట నమోదు చేయించి ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రకృతి అందాల నడుమ..

## పెనుశిల లక్ష్మీనృసింహ ఆలయం

(మొదటి పేజీ తరువాయి)



నెల్లూరు-కడప జిల్లాల మధ్య ఈ క్షేత్రం ఉంది. నెల్లూరు జిల్లా కేంద్రానికి 80 కిలో మీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 3 వేల అడుగుల ఎత్తున ఉన్న కోన క్షేత్రం నిత్య శోభాయమానంగా వెలుగొందుతుంది. ఈ క్షేత్రం దట్టమైన కీకారణ్యంలో ఉన్నప్పటికి ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆపదలు క్రిమి కీటకాల నుండి తలెత్తవు అంటారు. అందువల్ల ఈ స్వామిని కొండి కాసులవాడని కూడా పిలుస్తారు. కోనలోని గర్భగుడి సుమారు 700 సంవత్సరాలకు పూర్వం నిర్మించినట్లు తెలుస్తుంది. భారతదేశానికి ఈ పేరు రావడానికి కారణమైన భరతుడు ఈ ప్రాంతంలోనే పెరిగారని.. ఆయనను పెంచిన కణ్వమహర్షి ఈ ప్రాంతంలో తపస్సు ఆచరించారని.. ఆశ్రమం పక్కనే ఉన్న ఏరును కణ్వలేరుగా పిలిచేవారని.. కాలక్రమేణా అది కండలేరుగా మారినట్లు చరిత్ర కథనం. పెంచలకోనకు 6 కిలో మీటర్ల దూరంలో గోనుపల్లికి చెందిన ఒక బోయ గొర్రెల కాపరి గొర్రెలను మేపుకునేందుకు పెంచలకోన అడవిలోకి వెళ్లగా స్వామి వృద్ధుని రూపంలో బోయ కాపరికి కనిపించి నరసింహస్వామి శిలా రూపంలో ఇక్కడ వెలసి ఉన్నారని గ్రామస్తులకు తెలిపి ఇక్కడ ఆలయం నిర్మించాలని చెప్పారట. వెనుతిరిగి చూడకుండా వెళ్లాలని స్వామి అతనిని ఆదేశించగా కాపరి సరేనని కొద్ది దూరం వెళ్ళిన తరువాత వెనుతిరిగి చూడడంతో స్వామి శిలగా మారినట్లు ఈ ప్రాంతవాసులు చెబుతుంటారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్వామివారికి దేవస్థానం నిర్మించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1959లో ఈ దేవస్థానం దేవాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చింది. అప్పటి నుండి కోన దినదినాభివృద్ధి చేందుతూ ఉంది.

## సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌ను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిస్థాయిలో, పొరపాట్లు లేకుండా చేయాలని ఆదేశించారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ-క్రాప్ నమోదును సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా, ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో ఆరోగ్య పరీక్షలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని సౌత్ మోపుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సౌత్ మోపూర్ బిసి బాలుర వసతి గృహం, కాలేజ్ హాస్టల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలందరికీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి కావలసిన మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిల్లలందరూ సరైన ఆహారం తీసుకోవాలని, పాఠశాల, వసతి గృహంలలో విద్యార్థులు స్నేహపూర్వకంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అన్నం విజయసారధి, హెల్త్ సూపర్వైజర్ రసూల్‌బి, సచివాలయం ఏఎన్ఎం ప్రియ, హాస్టల్ సిబ్బంది ఇమ్రాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సులభం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోని గుర్తించి నట్లయితే నివారించడం సులభంగా ఉంటుందని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు విశ్రాంత డిఎంహెచ్ఓ కే.మాశిలామణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైద్యశాలలో ఏర్పాటుచేసిన క్యాన్స్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలు ఆహార అలవాటులను మార్చుకోకుండా పొగాకు ఉత్పత్తులను ఎక్కువగా వినియోగిస్తూ ఉండడంతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు ముఖ్యంగా ప్రస్తుతం యువత కూడా ఈ పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడి క్యాన్సర్ వ్యాధి బారిన పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. క్యాన్సర్‌ను మూడు దశలుగా నియంత్రించవచ్చని మొదటి దశలో నియంత్రణ సులభంగా ఉంటుందని రెండవ దశ కష్టంగా ఉంటుందని మూడవ దశలో అయితే చాలా క్లిష్టమైన పరిస్థితులు ఉంటాయని ప్రాణాన్ని కాపాడటం కూడా కష్టమైనని ఆయన తెలిపారు. కావున క్యాన్సర్ వ్యాధి చూపకుండా ఉండే విధంగా మనం తగిన ఆహారపు అలవాట్లను మార్చుకుని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. ఈ వ్యాధి నివారణకు పలు సూచనలు తెలిపారు 9 నుండి 14 సంవత్సరాల పిల్లలకు హెచ్పివివ్యాక్సిన్ వర్క్ క్యాన్సర్‌కు హెపటైటిస్ బి



వ్యాక్సిన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. పలు ప్రభుత్వ వైద్యశాల లో ఈ వ్యాక్సిన్ లను అందిస్తుందన్నారు కావున యువత ముఖ్యంగా తన ఆహార అలవాటులను మార్చుకొని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ మిడి కవర్ సీఈఓ జేసుదాసువైద్యశాల సిబ్బంది హెప్సిబా శాలిని మల్లికార్జున విజయ్ ప్రేమలీల శాంతి సుజిత్ తదితరులు ఉన్నారు.

# అపోహలు వీడితే కాన్సర్‌ని జయించవచ్చును



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినాన్ని పురస్కరించుకుని ప్రజలలో చైతన్యం కలిగించే విదంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డా కరుణాకర్ తెలిపారు. ప్రజలలో గుమికూడి ఉన్న అపోహలతోనె చాలమంది ప్రాణాలను కోల్పోవలసి వస్తుందని, భయంతో స్క్రీనింగ్ పరీక్షలు చేపించుకోకపోవడం, సరైన చికిత్సా విదానాలను, ఆహారపు అలవాట్లను అనుసరించకపోవడం, సోంత వైద్యాలను అవలంభిండం, విపరీతంగా అవసరానికి మించి మందులను వాడడం, మానసికంగా కృంగిపోవడం వలన క్యాన్సర్ బారిన పడిన చాలమంది మరణించడం జరుగుతుందని, దీనికి పరిష్కారం అవగాహనద్వార చైతన్యం కలిగించడం ద్వారానే సాద్యమన్నారు. ప్రస్తుత పరిస్థితుల విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో ప్రజలను వీటిపట్ల అవగాహన లేకపోతె

## హోమియో వైద్యులు కరుణాకర్

మానవాలి మనుగడకష్టమౌతుంది ఇంకా చెప్పాలంటె అయుష్ విదానములోకుడా మంచి చికిత్సా విదానాలున్నాయని ముఖ్యముగా హోమియోపతిలోని మయాజమ్, కాన్స్ స్టూషనల్ విదానలద్వారా క్యాన్సర్‌ని కలిగించె జీన్స్ మాడిఫికేషన్ ద్వార ప్రోగ్రెస్‌ని ఆపడమె కాదు మంచి పాలియోషన్ కలిగించవచ్చునని ,ప్రతి క్యాన్సర్ కారక పదార్ధానికి కూడా దాని నుండి తయారు చేయబడిన మంచి మందులు ఉన్నాయి ఉదాహరణకు పోగాకుకు టబాకమ్, క్యాన్సర్ కణజాలం నుండి తయారు చేసిన కార్సినోసిన్ ఈ విదానాలను కూడా అపోహలు మాని వాడినట్లైతె మంచి ఫలితాలను సాదించవచ్చును అల్లోపతి మందులతోపాటు ఈ మందులను వాడవచ్చును ఇది కూడా తెలియక తికమకలో ప్రజలు ఉన్నారని కనుక ఎప్పుడు ఏ వైద్యవిదానము మేలు కలిగిస్తుందో తెలుసుకోవాలన్నారు. శస్త్రచికిత్స తరువాత, కీమో, రేడియో థెరపి తరువాత కలిగె దుష్ఫలితాలను హోమియోతో చక్కగా పరిష్కరించవచ్చునని అలా లబ్దిపొందుతున్నవారు చాలమంది ఉన్నారని ప్రభుత్వం కూడా ఇపుడు ఇలాంటి విదానాలకోసమె అన్యేసిస్తున్నారు. ప్రాదమిక దశలో గుర్తించి, మంచి ఆహారాపు అలవాట్లతో, సరైన చికిత్సావిదానలతో క్యాన్సర్‌ని జయించడమె కాదు మెరుగైన జీవితాన్ని ఆనందంగా సాగించగలరు బాధ రహిత సంతోషాన్నివ్వడమె ఆయుష్ విదానాల లక్ష్యం.

# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ, రైతుసేవా కేంద్రం సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాలని జిల్లా ప్రాజెక్టు మే నేజర్ కన్నయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక రైతుసేవా కేంద్రం-1లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు తగ్గించుకోవడంతోపాటు నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పం డించిన ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. సిబ్బంది రైతులను ప్రకృతి వ్యవసాయం చేసేలా అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. అనంతరం మట్టి నమూనాల సేకరణ, ప్రకృతి వ్యవసాయ పద్దతుల గురించి అవగాహన కల్పించడంతోపాటు సేంద్రీయ పద్ధతులతో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు పార్లపల్లి చెన్నారెడ్డి, ప్రకృతి వ్యవసాయ రీజనల్ కోఆర్డినేటర్లు రవిచంద్రప్రసాద్, మల్లికార్జున, శిక్షకుడు రామ్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేస్తూ తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ విరాంజీ' చట్టానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అక్కచెరువుపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సంజీవని లాంటి ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడం పేదల కడుపు కొట్టడమేనని జిల్లా కన్వీనర్ కె.వినోదమ్మ విమర్శించారు. ప్రతి పేదవానికి ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, రోజువారీ వేతనాన్ని రూ 800కి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం 90శాతం, రాష్ట్రం 10శాతం నిధులు ఇచ్చే పాత పద్ధతినే కొనసాగించాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరిగిందని, ఉపాధి హామీకి నిధులు తగ్గించడం గ్రామీణ పేదలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. గ్రామాల్లో వలసలు నివారించాలంటే పాత పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో ఈనెల 9వ తేదీన నెల్లూరు నగరంలో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు సోఫియా, సాయి లత, జ్యోతి, హసీనా, ఏఐవైఎఫ్ నాయకుడు రేవంత్, సిపిఐ నాయకులు ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగే మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమం రాజధాని అమరావతి హైకోర్టు సమీపంలోని పెరైడ్ గ్రౌండ్లో జరగనుందని ఈ కార్యక్రమంలో మండలంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్ బాబు తెలిపారు. మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమంలో సాగునీటి సంఘాల పాత్ర ఎంత ముఖ్యమైనదో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వివరిస్తారని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల శీను ఆదేశాలను అనుసారం తామంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటామని సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తెలిపారు.

## సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు విరాళాల సేకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కు విరాళాలు సేకరిస్తున్నట్లు ఎంఈవో-1 వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల వద్ద నుంచి విరాళాలు సేకరించారు. సైని కుల సహాయార్థం ఈ విరాళాలు వసూలు చేసి పంపడం జరుగుతుం దన్నారు. తొలిసారిగా తిరుమలాపురం ఎస్టీ కాలనీ పాఠశాల ఉపాధ్యా యుడు ఉదయక మార్ రూ.వెయ్యి విరాళం అందజేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు విరాళాలు అందజేసి సహకరించాలని ఆయన కోరారు.

## అవార్డుగ్రహీతకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి అటవీ శాఖాధికారిగా పని చేస్తున్న బీఎస్ కుమారరాజా విధినిర్వహణలో విశిష్ట సేవలందించినందుకుగాను గతనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో బుధవారం స్థానిక కార్యాలయంలో బొగ్గు బట్టీల యజమానులు, సిబ్బంది సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో అవార్డులు పొందాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు బట్టీల యజమానులు కావేటి వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఆఫీసర్‌గా దినేష్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ నూతన హెల్త్ ఆఫీసర్ గా డాక్టర్ ఓ. దినేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడున్న హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి ని ఆయన మాతృ శాఖకు బదిలీ చేయడం జరిగింది. ప్రకాశం జిల్లా వాల్లేటి వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న దినేష్ ను నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ గా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయన నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ వైవో. నందన్ ను కలిసి జాయినింగ్ రిపోర్ట్ ను అందజేశారు.

# మర్లపూడి పంచాయతీలో పగలే వెన్నెలాయే..

**సైదాపురం మండలంలోని మర్లపూడి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు నిరంతరాయంగా వెలుగుతున్నాయి. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని చెబుతున్న అధికారులే పట్టపగలు విధి దీపాలు జిగేల్ మంటున్న అరికట్టలేక పోతున్నారు. ఇందుకు నిదర్శనం మర్లపూడి అరుంధతి వాడలో పగలే వెలుగుతున్న వీధి దీపాలే..**


పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ లైట్

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మర్లపూడి పంచాయతీలో పంచాయతీ అధికారులు నిద్రమత్తులో ఉన్నారన్నదానికి పట్టపగలు విద్యుత్ స్తంభాలకు వెలుగుతున్న ఈ వీధి దీపాలే సాక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు అరకొర అన్నట్టుగా ఉంటే పంచాయతీలో మాత్రం వచ్చినటువంటి నిధులు వీధి దీపాలకే బకాయిలు చెల్లించవలసి ఉంటుంది. వీధి దీపాలు తాగునీటి పథకాలు ఇదితర బిల్లులను పంచాయతీలో చెల్లించవలసి ఉంటుంది, నిరంతరం వెలుగుతున్న వీధి దీపాలతో అదనపు భారం పడుతుంది. మర్లపూడి గ్రామంలో వీధి దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్లు లేవు వీటికి ప్రత్యేకించి మూడో తీగను ఏర్పాటు చేసి ఆన్ ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేయాలి.. కానీ అవి ఎక్కడ కనిపించడం లేదు దాంతో విద్యుత్ దుబారా ఖర్చు అవుతుంది విద్యుత్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా ఇల్లు ఉన్నటువంటి ఏరియాల్లో చెట్ల కొమ్మల మధ్య కరెంటు తీగలు ఉండడంతో చెట్టుకొమ్మలు కరెంట్ తీగలపై ఆనుకొని ఉండడం చాలా ప్రమాదకరంగా ఉన్నప్పటికీ విద్యుత్ లైన్‌మాన్ పట్టి పట్టినట్టు వ్యవహరించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ విషయంపై విద్యుత్తు అధికారి నాగభూషణ్ నాయక్‌ను వివరణ కోరగా ఇప్పటికే చాలా గ్రామాల్లో మూడో తీగను ఏర్పాటు చేశామని, మరిన్ని గ్రామాల్లో త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడో తీగ ఉన్న గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు అవగాహన లేక స్ట్రీట్ లైట్ తీగలకు కాకుండా గృహాలకు సరఫరా చేసే ఫేస్ తీగకు అమర్చారని, తద్వారా వీధి దీపాలు వెలుగుతున్నాయని వివరణ ఇచ్చారు. పంచాయతీ కార్మికులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు.

## ఎంఈఓను సన్మానించిన ఉపాధ్యాయనీయులు



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరుజిల్లా స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన 'ఉత్తమ సేవా పురస్కారం'ను కలిగిరి మండల విద్యాశాఖ అధికారి-2 గోళ్ల సురేష్ నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతులమీదగా అవార్డు అందుకున్న శుభ సందర్భంగా మహిళా ఉపాధ్యాయనీయులు కలిగిరి మండల శాఖ తరఫున బుధవారం కలిగిరి ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండలములోని మహిళా ఉపాధ్యాయనీయులు ఎం.శైలజ, వి.శిరీష, కె.సుమతి, కె.కళ్యాణి, ఏం.లత, పి.సుకన్య, పి.సుజిత, ఎస్కే మగ్బుల్, ఎస్.ఉమ, డి.అంకమ్మ, వి.మధురవాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని ఏసిఎస్ఆర్ మెడికల్ కాలేజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా బుధవారం వాక్-ఎ-థాన్ అవగాహన ర్యాలీని ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కాలేజ్ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు క్యాన్సర్ పరీక్ష చేయించుకోవాలని, ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న ఎన్‌సిడి సర్వేకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజేశ్వరి మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి క్యాన్సర్ పరీక్ష చేయించుకోవాలని, అనుమానితులకు జిజిహెచ్‌లోని పిఓయులో చికిత్స అందిస్తున్నారని కాబట్టి ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎటిఓ డాక్టర్ ఖాదర్ వలీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మస్తాన్ భాష, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్, ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిప్రియ, పిఓయు నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కృష్ణ, డిపిఎంఓ డాక్టర్ సునీల్, ఎన్సీడీ టీఓటి డాక్టర్ శాంతి, ఎన్సీడీ సెల్ స్టాఫ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రసాదించడమే వీపీఆర్ ఫౌండేషన్ ఉద్దేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే ఉద్దేశంగా వీపీఆర్ ఫౌండేషన్ ఉద్దేశంగా ఉందని ఫౌండేషన్ కోఆర్డినేటర్ నేత్ర ప్రోగ్రాం ఇంచార్జ్ ఎన్.శంకర్ తెలిపారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర వాహన వైద్య శిబిరాన్ని శంఖవరం వెంకటాద్రిపాలెం గ్రామాలలో నిర్వహించారు. విపిఆర్ ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ నేత్ర ప్రోగ్రాం ఇన్‌చార్జ్ ఎన్.శంకర్ పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి సుమారు 230 మంది నేత్రవ్యాధులు ఉన్న వారు హాజరయ్యారు. వారికి అధునాతన పరికరం ద్వారా పరీక్షలు జరిపి అవసరమైన130 మందికి కళ్ళజోలను అందించామని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి భూమిరెడ్డి నరసింహారెడ్డి భూమిరెడ్డి పెంచల్‌రెడ్డి భోగిరెడ్డి వెంకట రమణారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం అని పేదరికంతో ఉందని ఉద్దేశంతో ఈ ప్రాంతం వాసులు కంటి సమస్యలతో సతమతమవుతున్నారని గ్రహించి ఈ ప్రాంత వాసులకి కంటి వెలుగును ప్రసాదించాలని ఉద్దేశంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేదల సేవయే లక్ష్యంగా నేత్ర వాహనాన్ని సమకూర్చి ఉచితంగా కంటి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల పేద ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీనివాసులు యాదవ్ మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య కోడూరు నాగిరెడ్డి భోగి రెడ్డి హజరత్ రెడ్డి మాజీ సర్పంచ్ బక్క పోలయ్య కర్ణ శ్రీనివాసులు నాయుడు బత్తుల అంబటి ఈశ్వర్ రెడ్డి మద్దూరు నాగేశ్వర్ రెడ్డి దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి మేడబలిమీ రామచంద్ర తిరుపతిఆచారి మల్లి అశోక్ ఉప్పు వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

# కల్తీ లడ్డు విషయంలో క్లీన్ చీట్ వచ్చినట్లు వైసీపీ వ్యవహరిస్తోంది

**● సీబీఐ గానీ, సిట్ గానీ, సుప్రీంకోర్టు గానీ.. ఎక్కడా కల్తీ జరగలేదని స్పష్టంగా ఒప్పుకోలేదు ● నెయ్యి పేరుతో పామాయిల్, రసాయనాలు వాడి రూ.233 కోట్ల అవినీతి ● ధర్మం విషయమై జనసేన పార్టీ మౌనం వహించదు ● భక్తుల విశ్వాసాల పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతుంది ● జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల**

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, గాంధీ బొమ్మ సెంటర్ తిరుమల లడ్డు కల్తీ విషయంలో ఎలాంటి తప్పు జరగనట్టుగా, క్లీన్ చీట్ వచ్చినట్లు వైసీపీ పార్టీ వ్యవహరిస్తోందని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గురుకుల తీవ్రంగా విమర్శిస్తూ నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, తిరుమల నుంచి తెప్పించిన లడ్డులను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవింద నామాలతో భక్తులకు వాస్తవాలు వివరించారు. సుమారు 300 సంవత్సరాలకు పైగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుమల లడ్డును, నెయ్యి కాకుండా పామాయిల్‌తో తయారు చేసి దాదాపు రూ.233 కోట్ల రూపాయల అవినీతికి వైసీపీ పాలకులు పాల్పడ్డారని ఆరోపించారు. దేవుడంటే నమ్మకం లేని ధర్మకర్తల పాప కృత్యాల వల్లే ఈ ఘోరమైన కల్తీ జరిగిందని అన్నారు. వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. లడ్డు విషయంలో జరిగిన అవినీతిని, భక్తుల విశ్వాసానికి కలిగిన నష్టాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ తరఫున, పవన్ కళ్యాణ్ మాటగా నిజం కోసం, ధర్మం కోసం మేము ముందుకు నడుస్తున్నామని కిషోర్ గునుకుల స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిన ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఐటీ గానీ, సీబీఐ గానీ, రూ.600విలువ చేసే స్వచ్ఛమైన నెయ్యితో తయారయ్యే లడ్డూను రూ.400కి గిట్టుబాటు అయ్యేలా కోట్ చేయమని లేదా రూ.40 విలువ చేసే పామ్ ఆయిల్ లేదా ఇతర ప్రత్యామ్నాయాలను కలపమని ఎక్కడైనా రాసిచ్చాయా? లేదు కదా. ఇక్కడ మేం స్పష్టంగా చెబుతున్నాం.. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు, ఇది విశ్వాసాలపై జరిగిన దాడి. తిరుమల దేవస్థానం ఒక ప్రభుత్వ కార్యాలయం కాదు. అది కోట్లాది మంది భక్తుల ఆత్మీయ నమ్మకం. 'ఇది మా సంప్రదాయం.. ఇది మా విశ్వాసం..' అని భక్తులు భావించే పవిత్ర స్థలం. అలాంటి దేవాలయానికి సంబంధించిన లడ్డూ ప్రసాదం ఆవు నెయ్యితోనే తయారవ్వాలి అని కోరడం రాజకీయ డిమాండ్ కాదు.. అది భక్తి విశ్వాసం.. అలాంటి విశ్వాసాన్ని కాలరాయడానికి భయం లేని, వెంకటేశ్వర స్వామి పట్ల భక్తి, భయం, బాధ్యత లేని ఒక బృందానికి ఈ తరహా కీలక కమిటీల బాధ్యతలు ఎందుకు అప్పగించారు? అక్కడే అసలు తప్పు జరిగింది. దేవాలయాల నిర్వహణలో భక్తి, సంప్రదాయం, నైతిక బాధ్యత ముందుండాలి, అధికార దుర్వినియోగం కాదు. అందుకే మేము స్పష్టంగా చెబుతున్నాం.. ఈ పరిస్థితి యాదృచ్ఛికంగా రాలేదు. తప్పు నిర్ణయాలు, తప్పు నియామకాలు, విశ్వాసాల పట్ల నిర్లక్ష్యమే ఈ అపచారానికి కారణం. ఇది రాజకీయ ఆరోపణ కాదు. ఇది భక్తుల తరఫున అడిగే న్యాయమైన ప్రశ్న. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, ఏఎంసీ డైరెక్టర్లు గునుకుల విజయలక్ష్మి, ఈగి సురేష్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, వీర మహిళలు భవాని, ఆమని, ప్రవల్లిక, సుభాషిణి, పద్మజ, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, జనసేన పట్టణ కార్యదర్శి శరవణ నాయకులు నరహరి, నాయకులు గుర్రం కిషోర్, సుధా మాధవ్, పెనేటి శ్రీకాంత్, షఫీ, మనోజ్, విశ్వనాథ్, హరి, షాజాన్, వెంకటరమణ(కేవీఆర్) గురవయ్య, హర్ష, హంసర్ భాష, సుచిత్, తరుణ్, ప్రతాప్, నగర నాయకులు షాజహాన్, వర్షన్, హర్ష, బ్లూ బర్డ్ సెక్యూరిటీ అధినేత వేముల శివకృష్ణ, కార్ 24 ట్రావెల్స్ అధినేత అశోక్, డ్రీమ్ బస్ అధినేత బాలాజీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ రహిత నెల్లూరు కొరకు నారాయణ వైద్యుల ర్యాలీ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక గాంధీబొమ్మ నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తరపున ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ రావులపల్లి, డాక్టర్ గురుసాయి రత్న ప్రియ, డాక్టర్ బి.మనోబిరామ్ మాట్లాడుతూ.. సామాన్య ప్రజల్లో క్యాన్సర్ వలన కలిగే మరణాల రేటును, ఇబ్బందులను అలాగే క్యాన్సర్ బారినపడకుండా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పేషంట్ ప్రత్యేకం అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని



జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని, క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల క్యాన్సర్ శస్త్రచికిత్సలు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో ఉచితంగా నారాయణలో చేస్తున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నారాయణలో క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఆంకాలజి విభాగంలోని మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎన్.శ్రీవిద్య మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా నారాయణ హాస్పిటల్లో అనేక రకాల జబ్బులకు చికిత్సలు అందిస్తున్నారని, అయితే గత సంవత్సరం నుండి క్యాన్సర్ చికిత్సలను కూడా ప్రారంభించడం జరిగిందని, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం నుండి మార్చి 4వ తేది వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. 20 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళా మూడేళ్లకు ఒకసారి, 40 సంవత్సరాలు దాటిన వారు ప్రతి రెండేళ్లకు ఒకసారి అలాగే 50ఏళ్లు దాటిన వారు ఏడాదికి ఒకసారి మామోగ్రామ్, పాప్స్మియర్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇటీవల భారతదేశంలో ఎక్కువగా వినిపిస్తున్న ఆరోగ్య సమస్యల్లో క్యాన్సర్ ఒకటని, విదేశాలతో పోల్చుకుంటే 75 శాతం మంది అడ్వాన్స్ స్టేజ్లో చికిత్స కొరకు వస్తున్నారని, దీనికి కారణం ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు, వ్యాక్సినేషన్ గురించి అవగాహన లేకపోవడమే అన్నారు. అలా కాకుండా ముందుగానే గుర్తిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చునని, ఆర్ధికభారం లేకుండా ఆరోగ్యశ్రీలో చికిత్సలు పొందే అవకాశం ఉందని, 30 సంవత్సరాలు పైబడి వారందరూ మార్చి 4వతేది వరకూ అందుబాటులో ఉన్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఫౌండర్ చైర్మన్ నారాయణ ఈ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ చికిత్సలు కూడా అందించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం ఈ సేవలను ప్రారంభించడం జరిగిందని, ఆరోగ్యశ్రీ సదుపాయం కూడా అందుబాటులో ఉందని, మెడికల్, సర్జికల్, రేడియేషన్ అంకాలజి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏజీఎం ఎసి శేఖర్ రెడ్డి, సిబ్బంది క్యాన్సర్ పేషంట్లు తదిరులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు బుధవారం నెల్లూరు జిల్లా విద్యుత్ భవన్‌లో పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు కె.రాఘవేంద్రం మాట్లాడుతూ.. పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని పలువురు పారిశ్రామికవేత్తలు హాజరు కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారని, ఒక వినియోగదారు గతంతో పోలిస్తే ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఎంతో మెరుగ్గా ఉందని అభిప్రాయం వ్యక్తం చేయగా, మరొకరు మెయింటెనెన్స్ పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడే సందర్భాల్లో ముందుగానే సమాచారం ఇస్తే పరిశ్రమలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ ప్రతినిధులు ఎల్‌సి పీరియడ్‌లో ఎక్సెస్ ఎండికి బిల్లు అవుతుందని తెలిపారు. పారిశ్రామిక వినియోగదారులకు ఏవైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే నేరుగా విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించవచ్చని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని పారిశ్రామిక వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



అదేవిధంగా వోల్టేజ్ సమస్యలు లేదా విద్యుత్ బిల్లులలో ఏవైనా లోపాలున్నట్లు గుర్తించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువస్తే, తగిన ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) బాలచంద్ర, ఆత్మకూరు, కావలి, కోవూరు, నెల్లూరు టౌన్ ఆపరేషన్ గిరిజనులకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు భాను నాయక్, బెనర్జీ, రమేష్ చౌదరి, శ్రీధర్, ట్రాన్స్‌ఫార్మర్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యు ప్రభాకర రావు, యు.సురేష్, మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య, నరసింహారావు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సాయి, సీనియర్ అసిస్టెంట్ శాంతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండలంలోని చెడదేవి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి కరపత్రాలను చూపుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య, గ్రామస్తులు గుర్రం గోపి, నూనె ప్రసాద్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## 30వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ బుధవారం స్థానిక 30వ డివిజన్ చాణిక్యపురి కాలనీ ప్రాంతంలో రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలో అన్ని ఆస్తులకు తప్పనిసరిగా అసెస్మెంట్లో ఉండేలా క్రమం తప్పకుండా జాగ్రత్త తీసుకోవాలని కమిషన్ సూచించారు. ఆస్తిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు బకాయిలు లేకుండా నిర్దేశించిన లక్ష్యాల మేరకు వసూలు చేయాలని రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.

## 8న ఏపీజీఈఏ సిటీ, రూరల్ యూనిట్ ఎన్నికలు

▶ ఎన్నికల అధికారులు వై.దినేష్ రెడ్డి, ఎం.సురేష్





**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘం ఏపీజీఈఏ నెల్లూరు సిటీ, రూరల్ యూనిట్స్‌కు సంబంధించిన కార్యవర్గ సభ్యుల నియామకపు ఎన్నికలు ఈనెల 08న (ఆదివారం) స్థానిక రూరల్ మండల పరిషత్ కార్యాలయం నందు జరుపనున్నట్లు ఎన్నికల అధికారులు వై.దినేష్ రెడ్డి, ఎం.సురేష్ లు తెలిపారు. బుధవారం వారిరువురూ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 8న నిర్వహించనున్న ఏపీజీఈఏ సర్వ సభ్య సమావేశం తోపాటు నెల్లూరు సిటీ, రూరల్ యూనిట్స్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నెల్లూరు సిటీ, రూరల్ యూనిట్స్‌కు చెందిన ఏపీజీఈఏ సంఘ సభ్యులతోపాటు అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఏపీజీఈఏ నెల్లూరు సిటీ, రూరల్ యూనిట్ నూతన కార్యవర్గ ప్రతినిధులను స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యధోరణిలో ఎన్నుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలకు కోవూరు కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నట్లు ఈ సందర్భంగా వై.దినేష్ రెడ్డి, ఎం.సురేష్‌లు తెలిపారు.

## పది విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు చదువుకోవాలని ఎంఈఓ-1 టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని అప్పసముద్రం, దాసరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలనుపరిశీలించారు. తదుపరి విద్యార్థుల హాజరు శాతం, సాంక్షన్ మరియు వర్కింగ్ పోస్టుల వివరాలు, విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్స్, క్లాస్ రూమ్ అబ్జర్వేషన్స్, సకాలంలో సిలబస్ పూర్తి చేశారా లేదా, వర్క్ బుక్స్ నోట్ బుక్స్, అసెస్మెంట్ బుక్లెట్స్ కరెక్షన్ చేశారా లేదా, 75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక, పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళిక తరల్, డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథక వివరాలు, హోలిస్టిక్ కార్డ్స్, పాఠశాల అవసరాలు తదితర వివరాలను విసిటింగ్ ఫార్మేట్స్ నందు నమోదు చేశారు. తదుపరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులచే హుండీ నందు సైనిక్ వెల్ఫేర్ ఫండ్ వేయిస్తూ సైనికుల సహాయార్థం ఈ హుండీ పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత పాఠశాల దాసరపల్లి ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా, అప్పసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేనేత గర్జనను విజయవంతం చేయండి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఫిబ్రవరి 22న చేపట్టతలచిన చలో మంగళగిరి కార్యక్రమంలో బాగంగా నిర్వహించే చేనేత గర్జనను విజయవంతం చేయాలని చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలునిచ్చింది. ఫిబ్రవరి 22వ తేదీ మంగళగిరి నందు రాష్ట్రవ్యాప్త చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే చేనేత గర్జన మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా మంగళవారం పొదలకూరు యోగ కేంద్రం నందు సన్నాహక కార్యక్రమం చేపట్టారు. చేనేత పెద్దలు, చేనేత కార్మికులు అందరూ కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు కటికాల వెంకటేశ్వర్లు, కోనం బ్రహ్మయ్య, పముజుల శంకరయ్య, చింత గింజల సుబ్రహ్మణ్యం, పముజుల హరి, చొప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై మేము చేపట్టిన ఈ చేనేత గర్జన కార్యక్రమమును కరపత్రం రూపంలో ప్రతి చేనేత కార్మికుల కుటుంబాల వద్దకు తీసుకెళ్లి మహాసభను జయప్రదం చేయమని కోరడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికులకు గత ప్రభుత్వశీ ఇస్తున్న నేతన్న నేస్తం పథకం 24 వేల రూపాయలను ఈ ప్రభుత్వం 25 వేలకు పెంచి ఇస్తానని హామీ ఇచ్చిందని కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రతి చేనేత కార్మికునికి 50 ఏళ్లకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తా నని హామీ ఇచ్చారని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు కార్యాచరణ జరగలేదని అవేదన వ్యక్తం చేశారు. చేనేత వస్త్ర ఉత్పత్తికి వినియోగించే చిలపనూలు జరీపట్టు, రంగులు, రసాయనాలు, చేనేత వస్త్రాల పైన భారత రాజ్యాంగ అధికరణ ఆర్టికల్ 43కి వ్యతిరేకంగా విధించిన జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు, కార్మికులు, పముజుల సురేష్, సోమ భాస్కర్, బత్తూరి మురళి, మధిర కాళయ్య, మధిర శ్రీనివాసులు, మధిర శివరామయ్య, మధిర రాజరత్నం, మధిర సుబ్బరాయులు, నల్లమారి భాస్కర్, బత్తూరి చిన్న కొండయ్య, వెంకటేష్, పముజుల భాస్కర్, చేనేత మహిళా కార్మికులు గోవిందు కొండమ్మ, గాలి మానస, బొమ్మనసుబ్బమ్మ, పేనేటి సుబ్బమ్మ, మల్లవరపు ఓబులమ్మ, బందా వెంకట రమణమ్మ తదితరులు, పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు పౌష్టికాహారం, చీరల పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అబైడింగ్ హోప్ ట్రస్ట్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొండాయపాలెంలోని అబైడింగ్ హోప్ ట్రస్ట్ కార్యాలయం నందు వరల్డ్ క్యాన్సర్ డే (ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం) సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన సదస్సు, 110 మంది క్యాన్సర్ బాధితులకు పౌష్టికాహారం, చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వై.ప్రత్యూష మాట్లాడుతూ.. ప్రతి ఆడపిల్లకు 11 సంవత్సరాలు రాగానే వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. హెచ్‌పివి వ్యాక్సిన్‌తో గొంతు సంబంధిత, స్త్రీ జననేంద్రియాలకు, పురుష జననేంద్రియాలకు, ఆసన సంబంధిత క్యాన్సర్లను నివారించవచ్చని, 12 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల లోపు వారు వ్యాక్సిన్ తీసుకోవచ్చన్నారు. ప్రాణాంతక వ్యాధులలో క్యాన్సర్ ఒకటని, కొన్ని అవయవాలకు సోకిన క్యాన్సర్లను నివారించుకో తగ్గవేనని, క్యాన్సర్ కు ముఖ్యకారణాలలో పొగాకు వాడకం. పొగాకును సిగరెట్లు, చుట్టాలు, బీడీలు కాల్చినా, పాన్ పరాగ్, కైనీ, జర్ధ, గుట్కా నమిలిన క్యాన్సర్ ను కొనితెచ్చుకున్నట్టేనని అన్నారు. భారతదేశంలో ఎక్కువ శాతం పొగాకువల్ల గొంతు, నోరు, నాలుక, అన్నవాహిక, ఊపిరితిత్తులు, మూత్రాశయ క్యాన్సర్లుకు గురవుతున్నారని, మద్యపానం ద్వారా కాలేయం, రొమ్ము, నోరు, గొంతు క్యాన్సర్లకు దారితీస్తుందని, క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించుటకు ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం క్యాన్సర్ మోటివేటర్ కన్యాకుమారి మాట్లాడుతూ.. క్యాన్సర్ అని గుర్తించడానికి హఠాత్తుగా 3-4 కిలోల బరువు తగ్గడం, శరీరంలో ఎక్కడైనా నొప్పిలేని గడ్డలు రావడం, ఆగడ్డ పెరిగేకొద్దీ నొప్పి కలగడం, ఎక్కువసార్లు మూత్రంరావడం, ఆపుకోలేకపోవడం, జలుబు, గొంతు నొప్పితో ప్రారంభమై మింగడం కష్టంగా ఉండడం, కంఠం వాపు, మెడలో వాపు, స్వరం మార్పు, రొమ్ములో, చంకలో గడ్డలు, రొమ్ము ఆకృతిలో మార్పు, రాత్రి సమయంలో అధికంగా దగ్గు, ఆకలి లేకపోవడం, ఊపిరి తీయడం కష్టంగా ఉండడం, గళ్ళలో రక్తం పడడం, అజీర్ణం, గుండెల్లో మంట, కడుపులో అసౌకర్యంగా ఉండడం, వికారం, రక్తపువాంతులు, కొద్దిగా తిన్న కడుపు నిండిపోయినట్లు ఉండడం, యోని స్రావాలు అధికంగా ఉండడం, చెడువాసన, రక్తస్రావం, బహిష్టులు ఆగిపోయిన అనంతరం కూడా రక్తస్రావం తదితర కారణాలు ఉన్నప్పుడు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకుని, జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో అబైడింగ్ హోప్ ట్రస్ట్ చైర్మన్ నిర్మల్ కుమార్, ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, బి.శంకర్రావు, ఎం.శ్రీధర్ రావు, ఎన్.శ్రీనివాసులు, వియాని హోం సిస్టర్ రమ, జయ, డేవిడ్ లివింగ్స్టన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మీటర్ రీడర్స్‌కు విద్యుత్ సంస్థలోనే.. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆదినంలో ఉన్న మూడు డిస్కమ్ లలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌కు విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఏపీవిఎంఆర్ రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌కు అదే సంస్థలో ప్రత్యామ్నాయ ప్రాతిపదికన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ కార్యచరణ వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాత్రి పగలు నిద్రాహారాలు మాని నిరంతర ప్రాతిపదికన కొనసాగిస్తున్న మహాధర్నా కార్యక్రమం బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏపీ విఎమ్ఆర్ రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ.. విజయవాడలోని చౌక్‌లో ఫిబ్రవరి2 నుంచి ప్రారంభమైన విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ మహాధర్నా కార్యక్రమంలో వేలాదిమంది కార్మికులు పాల్గొనడం జరిగిందన్నారు. న్యాయ బద్ధమైన డిమాండ్ సాధన కొరకు. విపరీతమైన మంచు కురుస్తున్నా.. విపరీతమైన చలిని, దోమల బెడదను తట్టుకుంటూ నడిరోడ్డుపైనే గత మూడు రోజుల నుంచి రాత్రి పగలు నిద్రాహారాలు లేకుండా మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మీటర్ రీడర్స్ ను ప్రభుత్వం గానీ, విద్యుత్ యాజమాన్యం గాని కనీసం పట్టించుకున్న దాఖలాలు లేకపోవడం అన్యాయమన్నారు. ఏపీ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థ పరిధిలో ఉన్న మూడు డిస్కం లలో గత పది సంవత్సరాల నుంచి 4000 మంది మీటర్ రీడర్లు చాలీచాలని ఆర కొరా వేతనాలతో పనిచేస్తున్నారని, ఈ క్రమంలో ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ మీటర్స్ విధానాన్ని అమలులోకి తీసుకురావడంతో.. సర్వీసులు తగ్గిపోయి.. నెలసరి వేతనం సగం పైగా కోతకు గురి కావడంతో నిరుపేదలైన మీటర్ రీడర్లు ఉపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్మార్ట్ బిగింపు ప్రక్రియ పూర్తయినట్లయితే రాబోయే రోజుల్లో మీటర్ రీడర్స్ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుందన్నారు. మీటర్ రీడర్స్‌కు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామంటూ విద్యుత్ యాజమాన్యం.. మంత్రి లోకేష్ లు హామీ ఇచ్చి ఉన్నారని గుర్తు చేశారు. గతంలో కూడా విద్యుత్ యాజమాన్యం ఇచ్చిన హామీలు, మినిట్స్, రీడింగ్ పని దినాలతోపాటు మిగిలిన రోజులకు కూడా పని కల్పించి నెలవారి వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీలునేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

ఈ విషయాలపై ప్రభుత్వ పెద్దలు, విద్యుత్ యాజమాన్యాన్ని నేరుగా కలిసి ఎన్నిసార్లు విన్నవించినా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం తప్ప ఆచరణలో ముందడుగు పడటం లేదన్నారు. అర్హత ప్రామాణికాల ఆధారంగా మీటర్ రీడర్స్ అందరినీ విద్యుత్ సంస్థలో బ్రేక్ డౌన్ సిబ్బంది గాను, ఫీల్డ్ అసిస్టెంట్, పోల్ టు పోల్ వర్కర్స్, అటెండర్స్, వాచ్‌మెన్, ఆఫీస్ సబార్డినేట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ తదితర కేటగిరీల కింద అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిగా మార్చాలని కోరారు. మీటర్ రీడర్లకు రీడింగ్ పని దినాలతోపాటు మిగిలిన రోజులకు కూడా పని కల్పించి నెలవారి జీతం పూర్తిస్థాయిలో అందజేయాలని డిమాండ్ చేశారు.

## బీసీవై పార్టీ జిల్లా కన్వీనర్‌గా బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బీసీవై పార్టీ జిల్లా కన్వీనర్‌గా నియామక పత్రాన్ని బుధవరపు బాలాజీ అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో బీసీవై పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి జిల్లాలో పార్టీ ప్రతి బీసీ కుటుంబానికి చేరే విధంగా తన యొక్క కృషి చేస్తానని అందరు సహకారంతో అందరి ఆమోదంతో అందరిని కలుపుకొని పార్టీ శ్రేయస్సు కోసం పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసి సభ్యులు ఎస్ ఎస్ యాదవ్, ఈసీ మెంబర్లు ఏల్పుల రామ్మోహన్, నక్క దినేష్, సోమ గోపాల్, రాష్ట్ర యువత కోకన్వీనర్ లీల కృష్ణ యాదవ్, జిల్లా యువత కన్వీనర్ పామూరు హరినాథ్, కో కన్వీనర్ కొణిదెల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి మృతి..

- పలువురు రాజకీయ నాయకులు సంతాపం
- పాడే మోసిన రూరల్ ఎమ్మెల్యే, మేయర్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేదగిరి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి ఆకస్మిక మృతిపట్ల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్ టిడిపి నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. శ్రీనివాసులురెడ్డి మృతి తీరని లోటుని తెలియ జేశారు. అదేవిధంగా(తెలుగుదేశం పార్టీ ఓ సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.అలాగే గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి చేసిన శ్రమ ఎనలేనిదని ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని పేర్కొన్నారు. అనంతరం ఇందు పూరు శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు పార్టీల నాయకులు, అధికారులు, శ్రీనివాసులురెడ్డి అభిమానులు, పొట్టేపాలెం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## షబ్-ఎ-బరాత్ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షబ్-ఎ-బరాత్ (జాగరణ రాత్రి) సందర్భంగా నెల్లూరు టౌన్‌లో జరుగుతున్న ప్రార్థన కార్యక్రమాలను టౌన్ ఏఎస్పి దీక్ష బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న మసీదులను సందర్శించి అక్కడ చేపట్టిన కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా షబ్-ఎ-బరాత్ రంజాన్ మాసానికి సుమారు 15రోజుల ముందు వచ్చే పవిత్ర జాగరణ రాత్రి కావడంతో, తెల్లవారుజామున పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థన జరిగే నేపథ్యంలో అక్కడ భద్రత చర్యలు కటుదిట్టంగా చేపట్టాలని, ముఖ్యమైన మసీదులు, ప్రార్థన స్థలాలు, రద్దీ ప్రాంతాలలో నిరంతర నిఘా కొనసాగిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను సూచించారు. అంతేకాకుండా పండగ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక మసీదు కమిటీలు, పెద్దలతో సమన్వయం కొనసాగించాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద విషయాలు గమనించినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా టౌన్ ఎస్పీ కోరారు.

# విద్యుత్ భవన్‌లో.. రక్తదాన శిబిరం

- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఉద్యోగులు
- రక్తదానం అత్యంత గొప్ప దానం
- జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు నగరంలోని దర్గామిట్ట వద్దనున్న విద్యుత్ భవన్ స్కాడా కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యుత్ శాఖకు చెందిన వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం మాట్లాడుతూ.. అన్ని దానాలలో రక్తదానం అత్యంత గొప్పదని, అత్యవసర పరిస్థితుల్లో అనేకమంది ప్రాణాలను రక్షించే శక్తి రక్తదానానికి మాత్రమే ఉందన్నారు. రక్తదానం చేసిన విద్యుత్ ఉద్యోగులందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. సామాజిక బాధ్యతను గుర్తించి విద్యుత్ ఉద్యోగులు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్, ఆత్మకూరు కావలి కోవూరు నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ లకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాలచంద్ర, భాను నాయక్, బెనర్జీ, రమేష్ చౌదరి, శ్రీధర్ తోపాటు ట్రాన్స్‌ఫార్మర్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మునీంద్ర, పర్సనల్ ఆఫీసర్ సురేష్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శైలజ, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జ్‌గా లెక్కల రాజశేఖర్‌రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో వింజమూరు మండలం వన్నూరప్ప పాలెంకు చెందిన యువనాయకుడు లెక్కల రాజశేఖర్‌రెడ్డికి కీలక బాధ్యతలు దక్కాయి. యువ మోర్చా కోస్తా జోన్ ఇన్‌ఛార్జ్‌గా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**విద్యార్థి దశ నుంచే పోరాట పటిమ :** రాజశేఖర్‌రెడ్డి విద్యార్థి దశ నుంచే జాతీయ భావజాలంతో పని చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి విద్యార్థి సమస్యలపై పోరాడారు. 2014 నుండి భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కరోనా కష్టకాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్టీ ఆదేశాల మేరకు వింజమూరు జడ్పీటిసి అభ్యర్థిగా పోటీ చేసి, క్లిష్ట పరిస్థితుల్లోనూ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేశారు.

**నేతల సహకారానికి కృతజ్ఞతలు :** ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలక బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డికి, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్‌కి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి, నాగోతు రమేష్ నాయుడుకి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం :** 'రాబోయే రోజుల్లో భారతీయ జనతా యువమోర్చాను గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. భారతీయ జనతా యువ మోర్చా జోనల్ ఇన్‌చార్జ్‌గా నియమితులు అయిన లెక్కల రాజశేఖర్‌రెడ్డికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. భవిష్యత్ లోఉన్నత పదవులు రావాలి అని ఆకాంక్సించారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని అన్నారు వింజమూరు మండలంకు చెందిన రాజశేఖర్‌రెడ్డికి ఈ పదవి రావడం తమకు సంతోషంగా ఉందన్నారు. ఈ నియామకం పట్ల జిల్లాలోని పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రీ సర్వేలో తప్పులపై బిజ్జంపల్లిలో శవయాత్ర

**గ్రామసభను బహిష్కరించిన రైతులు**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే తమ పాలిట శాపంగా మారింది. తమ పెద్దల కాలం నుంచి సర్వ హక్కులు కలిగిన భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం.. పంట పెట్టుబడులకు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణం తెచ్చుకుంటున్నాం.. అత్యవసరమైతే భూములను విక్రయించి గడ్డన పడుతున్నాం. అలాంటి తరుణంలో రీ సర్వే పుణ్యమా అని ఒకరి భూమి మరొకరి పేరు మీద, ఖాతా నెంబర్లు మార్పు, విస్తీర్ణం తగ్గడం, మృతుల పేర్ల మీద నమోదు కావడం తదితర సమ స్యలతోపాటు 1బీ, అడంగల్ రాక, బ్యాంకు మెట్లు ఎక్కలేక గత నాలుగేళ్లుగా తమ బాధలు వర్ణనాతీతం. ఈ సమస్యను పరిష్కరించాలని నాటి నుంచి జిల్లా, స్థానిక అధికారుల చు ట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా బుధవారం బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి సచివాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభను రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు బహిష్కరించారు. తొలుత గ్రామ పురవీధుల్లో పాడి కట్టి ప్రభుత్వ శవయాత్రను నినాదాలతో చేపట్టారు. అనంతరం గ్రామసభ చుట్టూరా శవయాత్ర ప్రదక్షణలు నిర్వహించి సచివాలయం ముందుంచి నిరసన చేపట్టి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా రీ సర్వే తప్పిదాలను సవరించాలని రైతులు కార్యాలయాల చుట్టూరా కాళ్లరిగేలా తిరిగి ఆర్థికంగా, ఆరోగ్యంగా దెబ్బతిన్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. గ్రామసభలు నిర్వహించి గొప్పలు చెప్పుకోవడం తప్ప సమస్యలు పరిష్కరించిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్నా రైతుల గోడు పట్టడంలేదన్నారు. బండగానిపల్లి పంచాయతీలో రీ సర్వే పుణ్యమా అని 70శాతం మంది రైతులకు సంబంధించి భూ వివరాలు తప్పిదాలు చోటుచేసుకుని ఇబ్బందులు పడుతుంటే అధికారులు అబద్ధపు మాటలతో కాలం వెల్లదీస్తున్నారే తప్ప పరిష్కారానికి చొరవ చూపలేదన్నారు. బ్యాంకుల్లో తెచ్చు కున్న రుణాలు రెన్యువల్ చేయలేక, కొత్త రుణం తెచ్చుకోలేక రైతులు భూములను బీళ్లుగా వదిలేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు సత్వరమే స్పందించి రీ సర్వే తప్పిదాలను సవరించాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయమ్మ, సీపీఎం నాయకలు నాయబ్ రసూల్, తిరుపతయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో ఏపీఏఏఆర్ క్రెడిట్ సీడింగ్‌పై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఏపీఏఏఆర్ (అకాడమిక్ బ్యాంకు అఫ్ క్రెడిట్స్, ఆటోమేటెడ్ పెర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) క్రెడిట్ సీడింగ్‌పై ఒకరోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏపీఎస్ సిహెచ్‌ఈ, ఎంఏడి, యూజీసీ సంయుక్తంగా నిర్వహించాయి. వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఏపీఏఏఆర్ ద్వారా విద్యార్థుల అకడమిక్ క్రెడిట్లు డిజిటల్‌గా భద్రపరచబడతాయని తెలిపారు. ఇది ఎన్‌ఈపి-2020లోని మల్టిపుల్ ఎంట్రీ-ఎగ్జిట్ విధానానికి ఉపయోగకరమని ఏపీఎస్ సిహెచ్‌ఈ వైస్ ఛైర్‌పర్సన్ ఆచార్య కె.రత్నా షీలా మణి పేర్కొన్నారు. ఎన్‌ఏడీ వేదిక ద్వారా మార్కుల పట్టికలు, సర్టిఫికెట్లు సురక్షితంగా నిల్వ ఉంటాయని డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీతతోపాటు అధ్యాపకులు, ఏపీఏఏఆర్ నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాల్లో వే బ్రిడ్జిలు తనిఖీలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాలు వద్ద బుధవారం జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఆయా కర్మాగారాల్లో వే బ్రిడ్జిల వద్ద వచ్చిన ఆరోపణలపై ఈ తనిఖీలు చేయడం జరిగింది. ఈ నేపద్యంలో జిల్లా తూనికలు కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ ఈ ఇసాక్ తనిఖీలు చేసి వాస్తవాలు తెలుసుకున్నారు. కర్మాగారాల్లో ఉన్న వే బ్రిడ్జిల్లో సమగ్రంగా పలు విషయాలు శోధించారు. ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాల్లో ఉన్నటువంటి వే బ్రిడ్జిల్లో మార్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు చేశారు

## వయోభారంతో సీపీఎం నేత జానా వెంకయ్య మృతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సిపిఎం పార్టీ నాయకులు, ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన పోరాటయోధుడు, ఉద్యమ స్ఫూర్తిలో ఆయనకు ఎవరు సాటిలేని ఉద్యమకారుడు జానావెంకయ్య బుధవారం వయోభారంతో మృతి చెందడం జరిగింది. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పి.జనార్ధన్ నాయకులు పీ.చంచయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, బాలు ఆదిశేషయ్య, పి సుబ్రహ్మణ్యం, పాదర్తి మస్తాన్, పాదర్తి నారాయణ, పాదర్తి మస్తానయ్య, బి.వెంకటసుబ్బయ్య, సౌత్ మోపూర్ గ్రామ ఉప సర్పంచ్ చల్ల నరసయ్య ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

# విద్యార్థులు పోటీ తత్వంలో విజయం సాధించాలి

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు పోటీతత్త్వంలో నిలబడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టౌన్ హాల్లో ఆపస్మా ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా అపస్మా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రధానవక్తగా పాల్గొని మాట్లాడారు. జిల్లాస్థాయి 10వ తరగతి పరీక్ష పోటీలలో 444 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో వచ్చిన పదిమంది విద్యార్థులకు 2వేల రూపాయలు రెండవ స్థానములో వచ్చిన పదిమంది విద్యార్థులకు 1500 మూడవ స్థానంలో వచ్చిన 20 మందికి వేయి రూపాయలు చొప్పున బహుమతులు అందజేశారు. టౌన్ హాల్లో జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తూర్పు రాయలసీమ శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులలో పోటీ తత్వంతో ముందుకు రాణించాలని అలాగే ప్రైవేటు పాఠశాలలన్నీ ఐకమత్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి జోనల్ ప్రెసిడెంట్ విశ్వనాథరెడ్డి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి జిల్లా ట్రెజరర్ కృష్ణారావు, ఈ అభ్యాస అకాడమీ సీఈవో డాక్టర్ ఫణి పవన్ శర్మ, సిటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రెడ్డి ఇతర గౌరవ కరస్పాండ్ మిత్రులందరికీ పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ లపై దృష్టి పెట్టండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా బుధవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో శానిటేషన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. నగరంలో జరుగుతున్న దోమల నివారణ చర్యల గురించి అలాగే ప్రతిరోజు నగరంలో జరుగుతున్న ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలు ఖచ్చితముగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో 50 ఫాగింగ్ మిషన్లు, 160 స్ప్రేయర్స్, అదనంగా 5 పవర్ స్ప్రేయర్స్ పనిచేస్తున్నాయని నగరంలో వార్డుల వారీగా ఎక్కడెక్కడ నీరు నిల్వ ఉంటుందో అక్కడ తక్షణమే ఆయిల్ బాల్స్ వేసి చర్యలు చేపట్టాలని, శానిటేషన్ సిబ్బంది అందరూ సమన్వయంతో ఎంతో ఉన్నతంగా ఆలోచించి అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. నగరంలో ఫాగింగ్, స్ప్రేయింగ్ ఎక్కడెక్కడ అవసరం ఉన్నాయో గుర్తించి ఆయా ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. నగరంలో ఇంకా పూడిక తీయని కాలువలను గుర్తించి వెంటనే పూడికి తీత పనులను పూర్తి చేయాలని, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సానిటరీ సూపర్వైజర్లు వారి వారి పరిధిలో స్ప్రేయింగ్ ఫాగింగ్, కాలువల పూడికతీత పనులను పక్కా ప్రణాళిక ప్రకారం గ్యాంగ్ వర్క్ ద్వారా నిర్దేశించిన ప్రదేశాలలో చేపట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన పనులన్నీటిని సంబంధిత శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, మేస్త్రీలు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. వీటితోపాటు ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం డాక్టర్ జిజియా, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు మండలాలకు సబ్ డివిజన్‌గా రెండు కార్యాలయాలు

## రూ.1.71 కోట్లతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు : శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు, తోటపల్లి గూడూరు, వెంకటాచలం మండలాలకు ముత్తుకూరు విద్యుత్ సబ్ స్టేషన్ కేంద్రంగా నూతనంగా నిర్మాణం కానున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాలు పనిచేస్తాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలియజేశారు. బుధవారం నెల్లూరు ముత్తుకూరు రోడ్డు మార్గంలో ప్రభుత్వ లేఅవుట్ సమీపంలో బ్రహ్మదేవి కేంద్రంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నిధులు రూ.1.71 కోట్ల రూపాయలతో ఈ నూతన భవనాలు నిర్మాణం జరగనుంది. శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షత వహించారు. పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దీనయ్య, సీనియర్ నాయకులు రవికుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, సర్వేపల్లి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ, షేక్ అలీ ముత్తు, అధికార ప్రతినిధి నాటారి నాగేంద్రబాబు, బీసీ నాయకులు తిన్నెలపూడి సిద్దు, దాసరి శ్రీనివాసులు, టిడిపి మైనార్టీ అధ్యక్షుడు కరిముల్లా, ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్తులు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో రెండు కార్యాలయాలకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తులకు గురి అయిన సందర్భంలో విద్యుత్ శాఖ సిబ్బంది వేగవంతంగా బాగుచేసి ఇస్తారని శాసనసభ్యులు అన్నారు. బ్రహ్మ దేవి ప్రాంతం ఇప్పటికే మంచి ఆర్థిక సంపదగా తయారైందని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 102 కోట్ల రూపాయలతో 11 గ్రామాల్లో ఆర్‌డిఎస్‌ఎస్ పనులు చేస్తున్నామని శాసనసభ్యులు వెల్లడించారు. రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దురదృష్టకరమైన రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్ల దురుద్దేశంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు అన్నారు. మాజీ మంత్రి సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారానికి పార్టీ కార్యకర్తలు స్పందిస్తూ కౌంటర్ చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి సూచించారు. అనంతరం టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ మాట్లాడారు. విద్యుత్ శాఖ పరిధిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని సేకరించే ప్రక్రియలో స్థానిక అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, విష్ణువర్ధన్ రావు శర్మ, సతీష్ నాయుడు ఎంతో కృషి చేశారని పార్టీ అధ్యక్షుడు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ వైఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు స్థానిక రామకోటయ్య నగర్ సబ్‌స్టేషన్ ప్రాంతం సమీపంలోని లేఔట్‌లో ఉన్న పార్కును బుధవారం అధికారులతో కలిసి సందర్శించారు. లేఅవుట్‌లోని పార్క్ స్థలం ఆక్రమణలకు గురవుతుందన్న ఫిర్యాదు మేరకు కమిషనర్ స్థలాన్ని పరిశీలించి, పార్కు స్థలాన్ని ఆక్రమించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ భాగం అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ఫౌంటెన్ నిర్మాణ పనులను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక హరనాథపురం కూడలిలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ఫౌంటెన్, యోగాసన సూర్య నమస్కారాల కళాకృతుల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర సుందరీకరణ పనులలో భాగంగా యోగాసన సూర్య నమస్కారాలపై ప్రజలకు ఆసక్తిని పెంపొందించే విధంగా కళాకృతులను కూడలిలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శేషగిరిరావు, డిఈ ముజాహిద్దీన్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 12న వైయస్ షర్మిల

## పర్యటన విజయవంతం చేయండి

● సర్వేపల్లి ఇన్‌చార్జ్ బండ్ల హరి



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అక్కంపేట గ్రామంలో ఈనెల 12వ తేదిన జరిగే పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలరెడ్డి పర్యటన విజయవంతం చేయాలని సర్వేపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండ్ల హరి పిలుపునిచ్చారు. బుధవారం మనుబోలు పద్మావతి కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కంపేట మాజి సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఉపాధిహామీ పరిరక్షణ యాత్రలో భాగంగా మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఆమె యాత్రలో మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు మండల అధ్యక్షులు అల్లూరు రమణయ్య పాలెపు కృపానందం వెంకటేశ్వర్లు నవకోటి లెనిన్ బాబు, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.